గోలకొండ పత్రిక

103564

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర ఫాల్గుణ బ॥ ౫ బుధవారము (౧౪ మార్చి ౧౯౨౭) { సంచిక ౨౪

మాంసాహారము

III

యాత్రికుడు

క్రిందటి వారమున, ఆరోగ్య సూత్రములబట్టి, శాఖాహారమెట్లు ప్రశస్తమో నిరూపించితిని. నేను, నేడు దృక్పథములనుండి మాంసాహారమెట్లు నిషిద్ధమో తెలియజేసెదను.

సాత్త్విక గుణవిలోపము

"తిండిబట్టి మనుష్యుడు" అని యొక సామెత జెర్మనీ దేశములో గలదు. ఇందెంతయో సత్యముగలదు. మనము భుజించు యాహారము మన భావవైఖరి, మనోవృత్తులపై యెంతయో అధికారము చేయును. అందువలననే మన పూర్వులు సాత్త్విక గుణసంపదకై శాఖాహారమును నిర్ధారణ జేసిరి.

సుప్రసిద్ధ పాశ్చాత్య పండితుడగు ఎడ్వర్డు కార్పెంటరు పశుమాంసము "ఒక పశు శరీరము సిద్ధపఱచును కాని సత్యముగు మానవ శరీరమును గాదు" అని వచించియున్నాడు. ఆగ్రహము, అసూయ, దుష్ట భావోద్రేకము, హింసయున్నగు వ్యాఘ్రస్వభావపు ఘాతుకపు గుణముల ప్రేరేపించును. శాంతి, ఆలోచన ఆత్మనిరోధనము, సౌజన్యము, ప్రేమ, మున్నగు సాత్త్విక గుణముల యభివృద్ధికి మాంసాహారము తోడ్పడదు. ఇట్లు చెప్పుటలో మాంసాహారులలో సాత్త్విక పురుషులు లేనేలేరని గాదు. శాంతమూర్తులలో శిఖామణియగు జీసస్ గలడు. ఇది యెట్లు పొసగెనని కొందఱు ప్రశ్నింపవచ్చును. ఇట్టి మహాపురుషుల విషయమున, వారి అసమాన సాత్త్విక సంపద, మాంసాహార ప్రేరితములగు తామస లక్షణముల జయించినదని చెప్పవలెను, సాధారణ వ్యక్తులయినచో మాంసాహారముయొక్క దుష్ఫలితములు కొంతలో కొంత కనబడియుండును.

మాంస భక్షణము—సన్నిహిత దుర్గుణములు

మాంసాహారమునకును సారాయికిని చాలా దగ్గఱ సంబంధము కలదు. మాంసము నంజుడులేనిది కల్లుసారాయిలు లోపలికి దిగవు. ఇండ్లలో, ఎక్కువగా [illegible] పనికి రాదను [illegible] పట్టుకలగలవారు కల్లుకొట్లలో "కబాబు పుల్లలను" ఆస్వాదనముతో భుజింతురు. ఇది సారాయి మహిమ. ఇటులనే మాంసము తిని [illegible] కల్లుముంచి [illegible] మను. కొందఱు [illegible] "ఏటపోతు" బలులు [illegible] కల్లుబొట్టు మేళగించినగాని స్నేహితులకు, బంధువులకు ఇంపుగా [illegible]. ఇట్లు మాంసాహారము త్రాగుడు [illegible] ప్రేరేపించుచున్నది.

ఇంతేకాదు మాంసాహారము మనోవృత్తులలో పలువు సూక్ష్మభేదము [illegible] కూడ కొంతవఱకు కారణభూతమగుచున్నదని కొందఱి యభిప్రాయము. డాక్టరు కింగ్స్‌ఫర్డు గారిట్లు వ్రాయుచున్నారు:—ప్రతి పెద్దనగరములోని పడుపు వృత్తికి, శ్రీమంతులు, [illegible] యొక్క భోగపరాయణత్వము, మితిలేని ఆహారపానములే ప్రజలకు నిగూఢమైన, సర్వసాధారణ కారణము. ఈ భోగములలో మద్యమాంసములు ముఖ్యము.....మాంసాహారము, దానికి దగ్గఱిదగు మద్యపానము నిరసించినచో ఇతర సాధనములచేకంటె పడుపువృత్తి మాయమగుటకు ఎక్కువ అవకాశముగలదు" మాంసాహారము శారీరక భోగములపట్ల, ఆవేశము ఉద్రేకము కలిగించుచుండును. దానికి సారాయితోడయినపుడు, మానవుడు తెలివి తప్పి యెట్టి ఘోరకృత్యములైనను జేయుటకు వెనుదీయడు.

కసాయి వారు

మాంసాహారము వలన మానవ కోటిలోనొక జాతికేవలము పశుత్వమునకు గురియగుచున్నది. అదెవరు? కసాయివారు. నిరంతర జంతువధ వారిలోని దయా, ధర్మము, కరుణ మున్నగు మెత్తని సుగుణములన్నిటిని చంపివేయును. మాటమాటకే [illegible] కఠిన శిలలై నిలిచిపోవును. లేదా, దివారాత్రములు [illegible] లుగట్టి వాయువేడి రక్తము గాంచియు, [illegible] పశువుల ఆర్తనాదముల వినియు ప్రాణభీతిచేత జంతువుల (ఆర్త) దృక్కులు చూచియు మనస్సు చెదరి, నరములు సడలి, అఘోర [illegible] సారాయి [illegible]. [illegible] పంచ [illegible] కసాయివారి [illegible] ఒక [illegible] కయిటుల [illegible]—"చికాగో" నగరమునకు బోయిన [illegible] శాలల జూచి [illegible]. [illegible] అది చె [illegible] పశువులకం టె [illegible]"

కసాయి వృత్తి యనిన అందఱికి హేయము. పాపపు వృత్తియని, [illegible], "వాడు కేవలము కసాయివాడు" అని దూషింతురు. "అది కేవలము కసాయివాని పని" యని యొక ఘోరకృత్యమును వాకొందురు. కాని యిట్టి నిషిద్ధ కసాయి జాతి పుట్టుకకు కారణభూతులెవరు? మాంసమును భుజించు సంఘము [illegible], సంఘ సంస్కారులు మానవ సేవకై నిరంతరము పాటుపడుచున్న కరుణా హృదయులే యీ ఘోరాపరాధమునకు పాల్పడుచున్నారు. ఇది కడుంగడు చోద్యము కదా! కాని దీనిని మీ మాంసాహారము గ్రహింపదు. ఒక కసాయివాడు,

తన కఠినత్వమునకై తన్ను మందలించుచున్న యొక మాంసాహారియగు పెద్దమనిషినిజూచి, వికటముగనవ్వుచూ, "దయా? ఎక్కడనుండి తేవలెను? అది చచ్చిపోయినది. మీరే దానిని చంపివేసితిరి. మీబోంట్లే మాబోంట్లను కటిక గుండెవారిని తయారు చేయుచున్నారు:" అని పలికెనట. ఇందలి సత్యము నెవరేని నిరాకరింతురా?

తమ వృత్తియగు కసాయి వారికి కూడ అసహ్యమే గలదుకాని గత్యంతరము లేక వారు దానిని జేయుచున్నారు. "మనుష్యులకు మాంసము కావలెను. అందుకై జంతు వధ జరిగి తీరును. మేము కాకున్న యింకొకరు ఆ విధి చేయుదురు. పనిమాని వేయుటచే, మాకూటిమాత్రము కూలిపోవును" యని వారు బలుకుదురు. ఇట్లు సంఘమే కసాయివారి అధమ గతికి కారణమగుచుండ వారినని లాభమేమి? మరియు వారి నుద్ధరించు ప్రయత్నములు కూడ నిష్ఫలములు.

మేధా శక్తి

మేధాశక్తులకును, ఆహారమునకును కొంత సంబంధము గలదు. శారీరక పరిస్థితులు మానసిక వ్యాపారముపై కొంతవఱకు అధికారము చేయునని అందఱికి దెలిసిన విషయమే. సాత్వికాహారముచే పుష్టశరీరము, శారీరక వాంఛలు, రాగములు సంస్కారములు గలిగి మన మేధాశక్తులు కూడ సున్నితములును, ఉత్కృష్టములును అగుచుండును. ఫ్రెంచి విద్వాంసుడగు ఫ్లోర్లో "జీవరాశుల యొక్క ఉత్కృష్టశక్తులను, కవిత్వభావములను ఉచ్ఛస్థితిలో పోషింప గోరువారందఱును మాంసాహారము పట్ల ముఖ్యముగా విముఖులై యుందురు" అని వచించియున్నాడు. "సామాన్య జీవనము, ఉత్కృష్టాదర్శావలంబనము" అను అనాదినుండి ప్రాచ్యదేశములలో వాడుకలోనున్న ఆచారము కూడ ఫ్లోర్లో సిద్ధాంతమునకు సమ్మతముగనున్నది. ఇంతేకాక ప్రపంచ చరిత్ర పరీక్షించి మహాపురుషుల జీవితములను పరిగణించినచో యీ సూత్రము తేటతెల్లమగును.

యూనివర్సిటీ కాలేజి (లండను) లో ప్రొఫసరుగానున్న ఫ్రాన్సిసు న్యూమను గారు పై విషయము గూర్చి ఈ క్రింది యంశములను దెలుపుచున్నారు.

మాంసము నెగుమతిజేయు నొక పెద్ద కంపెనిలో ప్రతిదినము జరుగు పశుబలి.

౧౫ మైళ్ళ పొడుగున జతలుగ బోవుచున్న ౧౦ వేల ఆవుల వరుసను భావించుము; వాని వెనుక ౧౨ మైళ్ళ పొడుగున ౫౦ వేల గొఱ్ఱెలను పోనిండు; వాని వెనుక ౧౬ మైళ్ళ పొడుగున ౫౪ వేల పందులను తరుముము; అటుపైని ౬ మైళ్ళ తరువాత ౩౦ వేల కోళ్లను రానిండు; ఈ జంతుసమూహము మిట్టు ౫౦ మైళ్ళు వ్యాపించును; బారులు తీసినచో ఒకపూటను చేరుటకు ౨ దినములు పట్టును. ఈ ఆహారజీవరాశిని క్రైస్తవులందరులో వారు ఒక్కదినమున చంపుచున్నారు.

చికాగో నగరమున ఒక కంపెని మాత్రమే గోవులు, గొఱ్ఱెలు, పందులు కలిపి ౮౦ లక్షల జంతువులను ఒక్క సంవత్సరములో బలిచేసెను. వీనిని చంపుటకు ౧౫౪౩ మంది మనుష్యుల నియోగించెను.

ఇంగ్లాండులో ఒక సంవత్సరమునకు ౧౦ లక్షల గోవులు, ౭౦ లక్షల గొఱ్ఱెలు, ౨౦ లక్షల పందులు చంపబడుచున్నవి. దీని వలన రాత్రింబవలు నిమిషమునకు ౨౦ ఘాతుక మరణములు జరుగుచున్నవని తెలియగలదు. అనుదినము చంపబడుచున్న వేనవేలు కుందేళ్లు, చెవుల పిల్లులు, కోళ్లు, బాతులు, పిట్టలు, వగైరా చిప్పెట్టినచో ఈ లెక్క పెరుగుచున్నది.

క్రైస్తవ దేశములలో ౧౦ లక్షల గోవులు, గొఱ్ఱెలు, పందులు చంపబడుచున్నవి. అనగా దివారాత్రము లడేపనిగా నిమిషమునకు ౭౦౦ లేక సెకండునకు ౧౧ జంతువులు చంపబడుచున్నవి.

శాఖాహారులగు మహాపురుషులు

పైథాగోరస్——గ్రీకుదేశపు సుప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞుడు

ప్లేటో—పాశ్చాత్య వేదాంతమునకు మహామహుడు.

అరిస్టాటులు—ప్రాశ్చాత్య విజ్ఞానమునకు పితామహుడు.

సాక్రటీసు—గ్రీసు జగద్విఖ్యాత వేదాంతి ఋషిపుంగవుడు.

సెనెకా—రోముదేశపు విద్వాంసుడు—వేదాంతి.

ప్లూటార్కు—సుప్రసిద్ధ గ్రీసు చరిత్రకారుడు.

బుద్ధుడు—బౌద్ధమత స్థాపకుడు

మనువు—స్మృతికర్త.

అశోకుడు—చక్రవర్తి.

ఆచార్యత్రయము—హిందూమత సంస్కర్తలు.

జోరాస్టరు—పార్శీ మతస్థాపకుడు.

డానియల్—క్రైస్తవభక్తుడు.

యెసయ్య—క్రైస్తవ భక్తుడు.

సెయింటు పీటరు—క్రైస్తవ మతాచార్యులు.

ఆదికాలపు క్రైస్తవ గురువులు—క్రైస్తవ మత ప్రచారకులు.

మిల్టను—ఆంగ్లకవి సార్వభౌముడు.

ఐజాకున్యూటను—అసమాన మేధావియగు ఆంగ్ల విజ్ఞానికుడు.

ఫ్రాంక్లిను—సుప్రసిద్ధ విజ్ఞానికుడు.

గోల్డుస్మిత్తు—ఆంగ్లకవి.

పోపు—౧౮వ శతాబ్దపు ఆంగ్లకవి.

వాల్టేరు—అద్వితీయ ఫ్రెంచి విద్వాంసుడు—గ్రంథకర్త.

బోసు—భారతపదార్థ విజ్ఞానశాస్త్రజ్ఞుడు.

గారిబాల్డి—ఇటలీరాజకీయ శాస్త్రజ్ఞుడు.

చైతన్యుడు—చైతన్య మతాచార్యుడు.

షెల్లీ—ఆంగ్లేయ మహాకవి.

న్యూమను—ఆంగ్లపండితుడు.

టెన్నిసను—౧౯వ శతాబ్దపు ఆంగ్ల కవీశ్వరుడు.

సర్ ఐజాక్ పిట్మను—సంక్షిప్త లేఖనా విద్యాస్థాపకుడు.

టాల్‌స్టాయి—రష్యాదేశపు విద్వాంసుడు, ఋషి.

రామకృష్ణ పరమహంస—భారతయోగి పుంగవుడు.

వివేకానంద—జగద్విఖ్యాత వేదాంత మతాచార్యుడు.

స్వామి రామతీర్థ—వేదాంత ప్రచారకుడు.

రామానుజ—భారతదేశపు విఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు.

లోకమాన్య తిలక్—భారత జాతీయ నాయకుడు.

మహాత్మా గాంధీ—భారత దేశపు ఋషి పుంగవుడు.

ఇట్లు వివిధ దేశములలో, వివిధ యుగములలో, వివిధ విద్యలలోని మహోన్నత ప్రతిభాశాలులు శాకాహారులై యున్నారు.

మోటారుసర్వీసుల మొనాపొలి

పి. సూర్యనారాయణశాస్త్రిగారు

క్రమముగా మన దేశమున మోటారు సర్వీసులు దినదినాభివృద్ధినొందుచున్నవి. హైదరాబాదు పట్టణము నుండి ౧౨౦ మైళ్లదూరమునందున్న జిల్లా ప్రధాన స్థలములన్నింటికిని ప్రతిదినము మోటారుబస్సులు నడుచుచున్నవి. ఇట్లు నల్లగొండ, మెదకు, బీదరు జిల్లాలవారికి రాజధానికి రాకపోకలకు సౌకర్యము కలిగినది. ఇంక నైజాం రైల్వేస్టేషనులనుండి పెద్ద గ్రామములకు బస్సులు నడుచుట పలుచోట్ల గలదు. ఇక నిన్నిటో స్థలములకు మోటారు సర్వీసుల యవసరమెంతేనియు గలదు. క్రమముగా పెరుగుచున్న రాకపోకల వలనను, పరిశ్రమ వ్యాపారముల వలనను మోటారు సర్వీసు అభివృద్ధి యగుటకు ఇంకను అవకాశము చాలగలదు. దేశమంతటను వ్యాపింపవలసిన నూతన వ్యాపారమయిన కార్యమునందొక హెచ్చైన భాగ్యలాభమొందుటకు అవకాశముండవలయును. ఏదేని ప్రయత్నముగాని కార్యముగాని యొక్కనిచే నడుపబడుచున్న దానివలన నెన్నియో యనర్థములు వాటిల్లును. మొదటివారు తమ సౌకర్యములాభములనే చూచుకొందురు గాని దానివలన నితరులకగు నష్టకష్టముల విచారింపరు. ఏ వ్యాపారమయినను పోటీయున్నచో ప్రజలకు లాభకారి యగును. మన దేశమున మోటారు సర్వీసుల కట్టి యవకాశము నసలే లేదు.

౧౯౨౮ జిల్లాలలోని మోటారు సర్వీసు వ్యాపారము ఖాన్ బహద్దరు గారికి ౧౦ యేండ్లవరకు సర్కారువారు గుత్తా యిచ్చిరి. ఇదివరకు సాంఘికముగ లైసెన్సుల బొంది సర్వీసుల నడిపించు వారెందరో యుండిరి. అప్పటినుండి స్థానికోద్యోగులవలన గుత్తాగాని నడుపు సర్వీసులాగిపోవలసి వచ్చెను. లేదా ఖాన్ బహద్దరుయొద్ద నుండి గుత్తా చేసికొనవలసి వచ్చెను. గుత్తా మొత్తములు చాల యధికముగ నుండుటచే రేట్లు హెచ్చించి ప్రజలవలన నానష్టము పూర్తి చేసికొనవలెనని వారు సర్వీసులు నిలుపుకొనిరి. తక్కిన వారలుకూడ ప్రజల బాధించియు నుద్యోగులు నష్టముల పాలైరి. సర్వీసులాగిన స్థలములలో నెట్లాగు ఖాన్ బహద్దరుగారు తమ సొంత సర్వీసుల నేర్పాటు గావింపరైరి. క్రమముగా సమపీలు ననుసరించి చేయుచున్నారే కాని ప్రజలు బహుమందిన యిబ్బందులనుబట్టి గాదు. స్థానికముగ సర్వీసు లేర్పడినను, దానిమీద పన్ను రచినను ప్రకారము లాభ మెక్కుడికి బోదని వారలుండుటచే ప్రజల సౌకర్యము గమనింపక పోవుటవలన నారికి దిగిన తొందర రేమియు లేకున్నది.

పోటీ లేనందున లేకపోవుటచే గుత్తాయిచ్చిన సర్కారువారికి, నింతవరకు వ్యాపారమునందు నిమగ్నులయినవారికి ప్రయాణీకులయిన ప్రజలకు నపరిమిత నష్టము. అసలు లేనియెడ యంశమువలన కొంత రాబడి వచ్చుచున్నందుకు సంతసించుటకే కాని తాము పది సంవత్సరములవరకు నొకనికే గుత్తా యిచ్చుటవలన నీ వ్యాపారముయొక్క యభివృద్ధి కాటంకము గల్గిం

ము మన్నటుల సర్కారువారు గమనించిరేని యగుపడను. కొలది మొత్తమునకు గుత్తా యిచ్చియుండిన దాని యభివృద్ధికి పట్టినదోయేమో యనువారికి గుత్తా మొత్తము హెచ్చుగా నిచ్చి యుండెను. ఒక దారిలో రెండు సర్వీసులుండిన ప్రయాణీకుల నాకర్షించుకొనుటకై తమ్మ రేట్లు, బాటాబున్నల సౌకర్యములు, సమయమునకు నడిపించుట మొదలగు విషయములయందొకరి న్న మించుటకొరకు తమ్ము జాగ్రత్త తీసికొనెదరు. ఈ సర్వీసులకు గొప్ప దూరపు ప్రయాణీకులయొక్క [illegible] చేయుచున్నారు. దూరపు ప్రయాణీకులయొక్క [illegible] నిలిపికొనుచున్నారు. ప్రత్యేక గ్రామములకు [illegible] పోవుబస్సులు [illegible] రాకపోక తిప్పుచున్నారు [illegible] చూచుకొనుచున్నారు. ప్రజ సౌకర్యము ననుసరించి వారి సర్వీసుల నడుపుచున్నారు. ఇట్టి సందర్భములో పుట్టుబడి పెట్టినవారు మితిమీరిన వడ్డిగాని లాభముగాని యాశించి ప్రజలకిబ్బంది కలిగించుట జరుగదు. ఒక గొప్ప మైలు సర్వీసు దినమునకు రెండుసార్లు రాకపోకలు జరుపుచున్నది. దాని యాదాయవ్యయముల వివరము యీ విధముగా నున్నట్లు విశ్వసింపదగినవారు చెప్పుచున్నారు.

౨ మోటారుబస్సులు ౨౦ సీట్లుగలవి	[illegible]
ప్రతి సంవత్సరము మోటారుబస్సుల ఖర్చులు	౧, ౨౦౦
పెట్రోలు వగైరాలు	౫, ౫౦౦
పెట్టుబడిపై వడ్డి	౬౦౦
సంవత్సరము ఖర్చు మొత్తం	రు ౧౧, ౨౦౦
దినాదాయము రు ౫౦ చొప్పున సం॥	రు ౧౮,౦౦౦

అనగా మొదటిసంవత్సరమే పెట్టుబడి మొత్తమునకై తొమ్మిదివేల వడ్డితో సహా ఖర్చులు పోను వచ్చినది. ఇకపై ప్రతి సంవత్సరము ౫౦౦౦ తక్కువకాదు సంపాదన. ఈ స్వల్పపు పెట్టుబడిపై నింతలాభము ప్రజలకు నష్టము కలిగించి సంపాదించుచున్నట్టుల విదితము. కావున మోటారు సర్వీసుల మనాపోలి రద్దుపరచవలసియున్నది.

విశేషములు

పరామర్శలు

ప్రపంచములో పరామర్శించు విషయమున ఏ యొక్క దేశములో ఒక్కొక్క ఆచారము గలదు. హిందువులు ఒకరి నొకరు గాంచినంతనే చేతులు జోడించి నమస్కారము చేసి "క్షేమమా" యని కుశలప్రశ్న చేయుదురు. తురకలు "మీకు శాంతి కలుగుగాక" యని నుడువుదురు. ఇంగ్లీషువారు ఒండొరుల కరస్పర్శ గావించి "ఎట్లా ఉన్నారు" అని పరామర్శింతురు. ఈజిప్టుదేశమువారు "మీకెట్లా చెమటవేయుచున్నది" యని యడుగుదురు. చైనా దేశమువారు "అన్నము తిన్నారా" యని ప్రశ్నింతురు. మూరు జాతివారు ఒండొరుల భుజములను ముద్దుపెట్టుకొందురు. హొతునీ ఐలెండువారు ఒకరొకరి ముక్కులు రాచెదరు. ఫిలిప్పైనుదీవి ఆదిమవాసులు తాము పరామర్శింప బోవువారి కాలు నెత్తి పట్టుకొని తమ ముఖమును రాచెదరు. ప్రాచీన రోమకులు "మీబల మెట్లున్నది" యని కుశలప్రశ్న వేయుదురు. గ్రీసు దేశమువారు "మీరే కార్యమున నియోజితులై యున్నారు" అని ప్రశ్నించు చుండిరి. ఫ్రాన్సుదేశమువారు "మీదర్శన భాగ్యమువల్ల నాకెంతో ఆహ్లాదము గలిగినది" యని అందురు. "మీకెట్లా యున్నది" యని జెర్మని దేశమువారు పరామర్శింతురు.

చెవిటివారు

డాక్టరు ఆక్టేవియా లెవిను గారు చెవిటి వారిలో ఆరువంతులలో అయిదువంతులు నోరుగుండా గాలి పీల్చుట వలన గలుగుచున్నదని సిద్ధాంతీకరించిరి. పొడచుట్టు చిగురుకొలకులు, ముక్కుమీద బిగుతు మలోచనముల వలన ముక్కు మూలమున సులభముగ శ్వాసనిశ్వాసములు జరుగవనియు, అందు మూలమున రోగములకు కారణభూత మగుననియు నుడివిరి.

౧౪౦ సంవత్సరములు బ్రతుకుట

ప్రతిమానవుడు ౧౪౦ సం॥లు భావికాలమున బ్రతుక గలడని సుప్రసిద్ధ ఫ్రెంచివైద్య శాస్త్రజ్ఞుడగు ప్రొఫెసరు సెర్జివోరొనాఫుగారు అభిప్రాయ పడుచున్నారు. ముసలి వారిని పడుచువారిగా జేయవచ్చునని నొక్కి చెప్పుచున్నారు. ఇట్లప్పుడే ౬౦౦ ముసలివారిని యౌవనులుగ జేసియున్నారు. చింపాంజీ (కోతుల రక్తాణువుల సేకరించు అంగములు) గ్లాండ్సునుదీసి వృషణ గ్లాండ్సు స్థానమున అతికినచో పునః యౌవన ప్రాప్తి గలుగును.

సినిమా నాటకులు

సుప్రసిద్ధ సినిమా నటకులు వారమునకు లక్ష రూపాయిలు చొప్పున కూడ ఆర్జింతురు. కాని సినిమా నాటకమును తయారుచేయు నపుడు వారికి కలుగు ప్రమాదములు గూడ దానికి తగినట్లే యుండును. టామ్‌మిక్సుయను అమెరికాదేశపు సినిమా నాటకుడు అత్యంతధనము తన నటనవలన ఆర్జించు చుండును. కాని నేటివరకు కాతనికి కలిగిన ప్రమాదముల సంఖ్యయిది— ఎనిమిది తుపాకిగుండు దెబ్బలు; ౪౭ దెబ్బల మచ్చలు; ౧౨ కుట్లు. రెండు దవడలు; కాళ్లు విరిగిపోయెను; మూడు విరిగిన ప్రక్కటెముకలు; ఒక విరిగిన దవడ:—

స్త్రీల కసరత్తు

పశ్చాత్య దేశములలో శరీరారోగ్యము కొరకును, విఖ్యాతి కొరకును స్త్రీలు వివిధ వ్యాయామ పద్ధతులను, కసరత్తులను, ఆటలను, వారివారి కోరికల బట్టి అవలంబించు చుందురు. ఖ్యాతికొరకై ఒక స్త్రీ ౨౨ మైళ్ల ఇంగ్లీషు చానలును ఈదెను. ఇంకొక స్త్రీ జిబ్రాల్టరు స్ట్రెయిటును ఈద యత్నించు చున్నది. మిస్ గనుయను నామె ఫేలనములలో హాల్గారి ౧౬ అడుగుల ౩½ అంగుళములు పొడుగు దూకినది.

అద్భుతమగు గడియారము

జూరిక్ నగరమందలి పాలిటెక్నికు విద్యాలయమున ఒకవింత గడియారము గలదు. దీనికి ఇతర గడియారములకు వలె కీయివ్వ నవసరములేదు. వాతావరణమందలి వేడి ౨ డిగ్రీలు మారినచో, ఈ మార్పుగడియారములోని యంత్రము నడపును.

విద్యకై వెచ్చము

సర్వతోముఖ దేశాభ్యుదయమునకు విద్యయే ప్రబల సాధనమని పాశ్చాత్యులు బాగుగా గుర్తెరిగియున్నారు. అందుచే ప్రభుత్వమువారు, శ్రీమంతులు, ప్రజాహిత సంస్థలు, మున్సిపాలిటీలు విద్యకై ఎంతయో వెచ్చించు చుందురు. ఒక్క లండను నగరములోనే సంవత్సరమున ౧౩ కోట్ల ౫౦ లక్షల రూపాయిలు విద్యకై వినియోగించు చున్నారు.

సూయెజు కెనాలు

ఈ కెనాలు, యూరిపును, ఆశియా ఖండమును, సముద్ర మూలమున దగ్గఱ జేసినది. ఇది బ్రిటిషు వారి స్వాధీనములో నున్నది. ఇండియా దేశమునకిదియే ముఖ్యమైన మార్గము. అందుచే దీనిని బ్రిటిషు వారతి జాగరూకతతో, చేతినుండి జారకుండ, పోషించు చుందురు. దీని పొడుగు ౧౦౩ మైళ్లు. దీనిఅత్యధిక వెడల్పు ౩౫౦ అడుగులు. సగటున దీనిలోతు ౩౫ అడుగులు.

కుక్కల పందెములు

పిల్లులు, కుక్కలు అని ఇంగ్లీషువారి కెక్కువ ముచ్చట. సుమారు నూరు జాతుల కుక్కలు యింగ్లండులో నుండును. సాధారణముగా పోటీలు జరుగు చుండును. ఒక్కొక్క జాతిలో ప్రశస్తమైన వానికి బహుమతు లిచ్చుచుందురు. కుక్కల (పరిగెత్తు) పందెములు కూడ జరుగుచుండును. ఈ పందెముల నడపుటకై ౧౧౫ కంపెనీ లున్నవట. దీనికై ఒకకోటి ౭౨ లక్షల రూపాయిల మదుపు ఉన్నది.

మెఱుగుడు పురుగులు

మెఱుగుడు పురుగుల తళతళలు, సాంద్రచీకటి రాత్రులలో, నిబిడతరు పుంజముల దరిజూడ వలెను. ఇవి సాధారణ దినములలో కంటె, తుఫాను రానున్నదనగా ఎక్కువ కాంతితో ప్రకాశించునట. పౌతుసీ దీవులలో వీనిని బట్టుకొని; కట్టెల కంటించి దివిటీలుగా నుపయోగింతురు.

క్రొత్త పద్ధతి ప్రకటన

వార్తాపత్రికలు; పుస్తకములు; క్యాలండరులు బండ్లు, బొమ్మలు, ప్రకటన కుపయోగిస్తున్నారు. ఇది చాలక ఇంగ్లండులో విద్యుదాకాశ ప్రకటన ప్రారంభించు చున్నారు. ఒక యంత్రము మూలమున రాత్రి వింతవింత రంగుల కాంతికిరణములతో ఆకాశమున చాలదూరము కనబడునట్టుల పెద్దయక్షరములలో ప్రకటన చేయుదురు. ఈ యంత్రమును విలియము ఆల్డరు గారు కనిపెట్టిరి. ఇట్టిదానిని అమ్మకమునకు తయారు చేయుటకై ఒక కంపెని స్థాపించిరి. ధరసుమారు రెండున్నర వేల రూపాయిలుండు ననుకొను చున్నారు.

ఎలక్ట్రిసిటీమూలమున పడిశము కుదుర్చుట

పడిశము పోవుటకు ఎలక్ట్రిసిటీని వినియోగించు చున్నారు. రెండు లోహపు బద్దలను ముక్కు పుటములలో బెట్టి వేడిచెక్కింతురు. ఎంతోమంది నిటుల బాగుచేయు చున్నారు.

పండ్లద్వారా వినుట

పండ్ల మూలమున గూడ గ్రామఫోను సంగీతము వినవచ్చును. రబ్బరుచివర తగిలించియున్న పెన్సిలు తెచ్చి, రబ్బరులోనుండి ఒకసూదిని దూర్చవలెను. ఆ సూదిని గ్రామఫోను రికార్డుమీద బెట్టి, పెన్సిలు రెండవ కొనను నోటిలో బెట్టుకొనిన, పైకి ఎట్టిధ్వని లేకపోయినను పాటవినవచ్చును. చెవులు మూసికొనినచో సంగీతమింకను స్పష్టముగ వినవచ్చును.

వివిధ విషయములు

మద్రాసుసభ గలభా

మంత్రులగు రంగనాథ మొదలియారు, ఆరోగ్యస్వామి మొదలియారుగారు తమ పదవులను రాజీనామా యిచ్చుటచే చాలా కలవరము బయలు దేరినది. తమ రాజీనామాకు కారణ మిదియని రంగనాథ మొదలియారుగారు ప్రకటించు చున్నారు — మొన్న శాసన సభలో డాక్టరు సుబ్బరాయను గారిపై తేబడిన అవిశ్వాస తీర్మానము చాలినంత మంది సభ్యులు రాకపోవుటచే ఓడిపోయెను దీనిబట్టి, శాసన సభ యిదివఱలో కమిషను బహిష్కరింప వలెనని జేసిన తీర్మానము రద్దుపడెనని గవర్నరుగారు సిద్ధాంతీకరించు చున్నారు కాని ఇది అసమంజసము కమిషను బహిష్కార తీర్మానము రద్దు కాలేదని మా అభిప్రాయమగుటచే మా పదవులకు రాజీనామా యివ్వవలసి వచ్చెను గవర్నరుగారి సిద్ధాంతము రద్దుపఱచుటకు రాష్ట్రమంతటను బహిరంగ సభలు జరిగి శాసన సభ బహిష్కార తీర్మానమును బలపఱచ వలెను

మద్రాసు మంత్రివర్గపు విషమస్థితి

మంత్రివర్గ పక్షమువారు ౧౦ మార్చిని స్వీకట రేటునందు సమావేశమై, రంగనాథ మొదలియారు, ఆరోగ్యస్వామి మొదలియారుగార్లు మంత్రి పదవులకు రాజీనామా యొసగుటచే నేర్పడిన పరిస్థితుల చర్చించిరి

ప్రస్తుతము ఖాళీయైన రెండు మంత్రి పదవులను తిరిగి తమ పక్షమువారినే నియమింపవలెనా లేక మరియొక పక్షముతో కలిసి సంయుక్త మంత్రివర్గము నేర్పరుపవలెనా యను విషయము చాలసేపు చర్చ జరిగెను కాని సభ్యులందరును ౧౩ తేదీన చర్చించుటకు నిశ్చయించుకొని వెడలిపోయిరి

"హిందూస్థాన్ టైమ్స్"

హిందూస్థాన్ పత్రికా విలేఖరి యగు చమన్‌లాల్‌నకు ఆండర్ సన్ గారు సర్ బేసిల్ బ్లాకెటు గారి తలపై పెట్టెను విసిరికొట్టుటచే ౩ మాసముల కారాగార శిక్ష యైనను లేక ౨౫౦ రూపాయిల జరీమానాయైన నిమ్మనటుల తీర్పు చెప్పిరి

హిందూమత స్వీకారము

గోవా బ్రహ్మచారి ఆనందమూర్తిగారు హిందూమహాసభవారి పక్షమున అచ్చట ౩ వేల క్రైస్తవులను శుద్ధిజేసి హిందూ మతమునందు కలుపుకొనిరి ఇంకను ఎక్కువగు క్రైస్తవులు హిందూమతమును స్వీకరించ నున్నారని కూడ తెలియుచున్నది.

అరేబియా యుద్ధభయము!

సుల్తాను ఇబిను సావుదు గారికిని ఇరాకు ప్రభుత్వమునకు యుద్ధము వచ్చునని మూడవతేదీ, లండను నుండి వచ్చిన ఫ్రీప్రెస్ తంతివార్తల వలన తెలిసెను.

ఇబిన్ సావుదు సుల్తానుగారి కోపమునకు కారణము విదేశీయుల కుట్రయేయని తెలియుచున్నది

ఇరాకు ప్రభుత్వమువారు ఒకయొడంబడికకు విరుద్ధముగ బుసేయాదగ్గర సైనిక కావలిస్థానము నిర్మించిరి ౧౯౨౨ సంవత్సరమున గ్రేటు బ్రిటను తరపున సర్ పెర్సీకాక్సుగారు సంతకము జేసిన ఒడంబడికలో మూడవ అనుబంధమును అతిక్రమించి జేయుచున్నారము కాదని ఇరాకు ప్రభుత్వము ఉదహరించెను

బుసేయాదగ్గర సైనిక స్థానము నేర్పరచుట తమ ఒడంబడికకు భిన్నమని వాహాబీ లనుచున్నారు నెజదు నగరమునకు మధ్యభాగమున ఇబిన్ సావుదు సుల్తానుగారు ఎన్ని పర్యాయములో ఇరాకు ప్రభుత్వమునకు తమ అసమ్మతిని దెలిపిరి కాని ఫలమేమియు లేదు. తుదకు వాహాబీలు, సైన్యము పెయిసూలు—అడ్—దావిష్ గారి యాజమాన్యమున బుసేయా సైనిక స్థానమును ముట్టడించి భూమితో దానిని మట్టముజేసిరి

దీనికి ప్రతిక్రియగ బ్రిటిషు వైమానిక దళము లు వాహాబీ తెగల గ్రామములపై బాంబులను బరపుచు వాహాబీలకు ప్రాణనష్ట మెంతయో గల్గెను

ఈ వైమానిక ముట్టడిచే ఇబిను సావుదు సుల్తానుగారు కోపోద్దీపితులై తత్కారణమునంజేసి ఇరాకు వైమానికాశయముపై, ౫౦ వేల వాహాబీల సైనికులతో అతడు బయలుదేరు చున్నాడని పైన జెప్పబడిన తంతివార్తలు దెలుపుచున్నవి

ట్రాన్సు జార్డానియాలో గ్రామములను వాహాబీలు పట్టుకొనిరట బ్రిటిషు టాంక్సు కోవిలును గాపాడు చున్నవి, ముస్లిం దేశములందు పెద్ద అలజడి యయిందునని భయపడుచున్నారు అప్పను రాజు ఇంగ్లండులో నుండుటచే రాజకీయ వేత్తలు చాల కలవర పడుచున్నారు

లా మెంబరు నియోజనము

టి ఆర్ వేంకటరామ శాస్త్రిగారు చెన్నపురి ప్రభుత్వ లా మెంబరుగ నియమింపబడినటులను, సి వి అనంత కృష్ణయ్యరుగారు అడ్వొకేటు—జెనరలుగ నియమింప బడినటులను, వి వెంకట రమణరావు నాయుడుగారు ప్రభుత్వ న్యాయవాదిగ నియమింప బడినటులను, ప్రభుత్వమువారు ప్రకటించిరి

ఆంధ్రవిశ్వవిద్యాలయము

మార్చి ౯,— తేదీన జరిగిన ఆంధ్రవిశ్వ కళా పరిషత్తుయొక్క సాంవత్సరిక సెనెటు సమావేశమునందు యిదివరలో వైసు చాన్సలరు పదవి యందుండిన శ్రీ కట్టమంచి రామలింగా రెడ్డిగారు ఏకగ్రీవముగ సభవారిచే తిరిగి ఎన్నుకొనబడిరి యిదివరలో రిజిస్ట్రారుగ పని చేయుచున్న శ్రీ సి, డి, సుబ్రహ్మణ్య చెట్టిగారు అత్యధిక సంఖ్యాకులచే తిరిగి రిజిస్ట్రారుగ ఎన్నుకొన బడిరి శ్రీ రెడ్డిగారి యోగ్యతలను ప్రశంసనీయముగ సెనెటు కొనియాడుచు సభ్యు లనేకులచే ప్రసంగములు గావింపబడెను ఎన్నికలు ముగిసినపిమ్మట కార్యక్రమ పట్టికయందలి యితర విషయములపై చర్చ గావింపబడెను విశ్వకళాపరిషత్తు ఆదాయ వ్యయపట్టిక కొంత చర్చ జరిగినపిమ్మట ఆమోదింపబడెను సభకు సుమారు ౫౦ గురు సభ్యులు హాజరైరి గ్యాలరీలపై కొందరు ప్రేక్షకులును యుండిరి,

విజయనగరము సంస్కృత కళాశాల ప్రధానాచార్యులును, సుప్రసిద్ధ పండితవరేణ్యులగు డా॥ వి॥ కిళాంబి రామానుజాచార్యులు (డి లిట్) గారి మరణమునకై వైసు చాన్సలరు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు సెనెటు సభ్యులందరి పక్షమునను సంతాపమును వెల్లడించిరి

పిమ్మట సభవారు ప్రశ్నోత్తరములను చర్చించిరి. ఆంధ్రవిశ్వ కళా పరిషత్తువారు ౧౯౨౭ సెప్టెంబరు మాసములో గావించిన సప్లిమెంటల్ పరీక్షలందు ఇంటరు మీడియేటు పరీక్ష ఫలితములు చాల నిరుత్సాహకరముగ నున్నవనియు, కృతార్థులైనవారి సంఖ్య నూరు వంతులకు రాష్ట్రమందు తగ్గుచున్నటుల సభ్యులు కొందరు ఈ ప్రశ్నలు మూలమున వైసు ఛాన్సలరుగారికి సూచించిరి. విశ్వవిద్యాలయము ఏమియు చేయుటకు వీలుండలేదనియు, పరీక్షలలో స్వల్ప సంఖ్యాకుల కృతార్థతను బట్టి ప్రజలకు అసంతృప్తిని కలిగించి యున్నదని పల్కిరి

భోజన నిమిత్తము ౨—౩౦ గంటలకు జరిగి సమావేశ మైనపుడు సభ్యులచే నోటీసు ఒసగబడిన అధికారేతర కార్యక్రమమునందలి తీర్మానములు చాలా భాగము చర్చింపబడెను తెలుగు భాషయందు శాస్త్రీయ గ్రంథములను వ్రాయుటకుగాను సాంకేతిక పదములకై నిఘంటువు నొకదానిని (గ్లాసరీ) తయారు జేయవలసినదిగ శ్రీ జయంతి రామయ్య పంతులుగారు ప్రతిపాదించిన తీర్మానముపై ౫౦ నిముసములు తీవ్రముగ చర్చ జరిగెను తుదకు తీర్మానము అధిక సంఖ్యాకులచే నోడింపబడెను ఆంధ్రవిశ్వ కళా పరిషత్ ప్రతినిధిని చెన్నపురి శాసన సభయందు వేర్పాటుచేయుట కావలెనన తీర్మానము తిరస్కరింపబడెను పిమ్మట సభ ౫ గంటలకు ముగింపబడెను

ప్రకటన

మహాఘనత వహించిన శ్రీ నిజామువారి గారంటీడ్ స్టేట్ రైల్వే కంపెని లిమిటెడ్

ఫ్లాగ్ స్టేషన్ —

రాయనపాడు

యన్. జి. యస్. రైల్వే పెద్దలైనులో కొండపల్లి స్టేషనుకును బెజవాడ స్టేషనుకును మధ్యనుండు,

రాయనపాడు

అనుస్థలము ఫ్లాగ్ స్టేషన్ Flag Station గా నియమింప బడినది. ఇచ్చట ౧౯౨౮ మార్చినెల ౧౫వ తేదీనుండి ప్రయాణీకులకు టిక్కెట్లివ్వ బడును. లగ్గేజి, పార్సెళ్ళు, రైలుకెక్కించ బడును. మరియు ౧౯౨౮ మే నెల ౧వ తేదీనుండి "బుక్కింగు" చేయబడును.

ట్రాఫిక్ మేజనేరు ఆఫీసు సికింద్రాబాదు (దక్కన్) — జి. పెడ్డీ ట్రాఫిక్ మేనేజరు (ఆజ్ఞచేత)

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర ఫాల్గుణ బ॥ ౭

బుధ వారము

మద్రాసు మంత్రుల గలభా

మార్చినెల ౯ వ తేదీని వెలువడిన ప్రభుత్వ ప్రకటనము ప్రకారము, రంగనాథ మొదలియారు, ఆరోగ్యస్వామి మొదలియారు గార్ల రాజీనామాలను గవర్నరుగారంగీకరించిరనియు, తాత్కాలికముగ వారి యిద్దఱి యధికారములను డాక్టరు సుబ్బరాయనుగారి పరము గావింపబడెననియు తెలియ వచ్చుచున్నది. దీని వలన ద్వంద్వ ప్రభుత్వ విధానము వట్టి బూటకమనియు, మంత్రులు, ప్రభుత్వమువారి దాసులుగాని బాధ్యతాయుత ప్రజా ప్రతినిధులు గారనియు నింకొకసారి నిరూపణమగుచున్నది. మధ్య పరగణాలమంత్రియగు కేల్కారుగారు, సంయుక్త రాష్ట్రముల మంత్రులగు చింతామణి, జగత్ నారాయణగార్లు ఈ సత్యము నిదివఱలోనే దెలిసికొనిరి. నేడు ఈ పాఠమునే మద్రాసు మంత్రులుగూడ అనుభవము మూలమున దెలిసికొనుచున్నారు.

మార్చి ౭ వ తేదీని, ప్రధాన మంత్రియగు డాక్టరు సుబ్బరాయనుగారిపై అవిశ్వాస తీర్మానము శాసనసభలో ప్రవేశపెట్టబడెను. అట్టి తీర్మానముపై చర్చ యారంభించుటకుగాను, తీర్మానమున కనుకూలురు కనీసము ౪౨ మంది ఉండవలెను. కాని యాదినమున లేచినవారు ౩౭ మంది మాత్రమే యుండుటచే తీర్మానము విఫలమయి పోయెను. ఈ చర్యకు గోషను ప్రభువుగారు చోద్యమగు అర్థములను వెలివేయసాగిరి. తమ శేముషీ విశేషము నంతటిని వినియోగించి, మార్చి ౭ వ తేదీ సభా కార్యక్రమము వలన, జనవరి ౨౫ వ తేదీని జరిగిన సైమను కమిషను బహిష్కార తీర్మానము రద్దుపఱచ బడెనని సిద్ధాంతీకరించిరి. అంతటితో నూరకొనినారు లేరు. ఈ సిద్ధాంతము ప్రకారము, కమిషను బహిష్కార వాదులగు రంగనాథ, ఆరోగ్యస్వామి మొదలిగార్లు, తమ పదవులలో నుండుటకు వీలులేదని సూచించి, తదనుగుణ్యముగ వారొసగిన రాజీనామాలను స్వీకరించిరి.

కాని గవర్నరుగారి కార్యక్రమములో ననేక విపరీతాంశము లున్నవి. మొట్టమొదట, ౭ వ మార్చి సభాచర్య, జనవరి ౨౫ వ తేదీని, ౪౯ గురు ప్రతికూలముగను ౬౧ మంది అనుకూలముగను, శాసన సభచే ఆమోదింప బడిన తీర్మానమునెట్లు రద్దుపరచును? ప్రధాన మంత్రిగారిపై తేబడిన అవిశ్వాస తీర్మానమునకును బహిష్కార తీర్మానమునకును ఎట్టి సంబంధమైనను గలదా? నాటి బహిష్కార తీర్మానము దారి వేరు: నేటి అవిశ్వాస తీర్మానము దారివేరు. రెంటికిని లంకె వేయుట కేవల మసమంజసము. ఇట్టి సందర్భములో, అవిశ్వాస తీర్మానము కొనసాగనంత మాత్రమున శాసనసభవారు తమ జనవరి నెల బహిష్కార సంకల్పమును ఉపసంహరించుకొని, ఒక్క పెట్టున ఆశ్చర్యకరముగ, సైమను కమిషను సహకారవాదులైరని గోషను ప్రభువుగారెటుల అన్వయము జేసిరో తెల్పియుకున్నది.

ఇక మంత్రులవిషయములో, వారు శాసనసభవారి యభిప్రాయమునకు భిన్నులైయుంటచేతనే గవర్నరుగారు వారి రాజీనామాను గోరిరా? అట్లే యైనచో, జనవరి ౨౫ నాటి శాసనసభా బహిష్కార తీర్మానమునకు విరుద్ధముగ సైమను కమిషనుతో సహకారము నెఱపుచున్న ప్రధాన మంత్రిగారి నేల తమపదవికి రాజీనామా యిమ్మనిగోరలేదు? ఇది శాసనసభా సూత్రములకు, ఆచారమునకు విరుద్ధము కాదా? శాసనసభకు, సుబ్బరాయనుగారికి కమిషను విషయమునగల యభిప్రాయ భేదములంత ముఖ్యమైనవిగా ప్రభువుగారప్పుడు పరిగణించ లేదు కాబోలు. అట్లైచో నేడు రంగనాథము, ఆరోగ్యస్వామి గార్లయెడ ఈ పట్టుదల యేల?

దీని రహస్యము వేరుగలదు. దేశమంతయు కమిషను బహిష్కరింపుడని గగ్గోలుబెట్టుచున్నను, శాసన సభకూడ బహిష్కారమని ఘంటా పథముగ చాటినను, ప్రభుత్వమువారు సైమను సప్తకమునకు దోడ్పడ కృత నిశ్చయులైయుండి, వాజ్మాలముమ తయారు చేయుటకుపక్రమించిరి. కాని మన యిద్దరు మంత్రులు, సభా తీర్మానమును త్రోసివేయ నొల్లక యిందులకు సమ్మతింపరైరి. అందుచే అవసరము గనిపెట్టి, మొన్నటి రెండవ తేదీ సభా చర్యకు విపరీతపు అర్థము నన్వయించి, వీరిద్దఱిని తమ పదవుల నుండి సాగనంపిరి. ఇవి యథార్థపు స్థితిగతులు. వీనిని గప్పి పుచ్చుటకుగాను, గోషను ప్రభువుగారు, సభా తీర్మానమును అమలు జరుపుచున్నామని యొక పంచదార పూత బూయుచున్నారు. కాని యీ లేపనము నిలుచునా?

గోషను ప్రభువుగారి చర్య మిక్కిలి నిరంకుశమైనది. సభా సంకల్పమునకు ప్రతికూలముగ, సభవారి విశ్వాసమునకు పాత్రులగు మంత్రులను రాజీనామాకై బలవంత పఱచుట మిక్కిలి యక్రమమని వేరుగ చెప్ప నక్కరలేదు. దీనివలన సభా స్వత్వములను, ఆదర్శములను, కాంక్షలను తులా నాడిరని వారు గమనింపవలెను. ప్రస్తుతము మద్రాసు మంత్రుల ధికారము లన్నిటిని, సుబ్బరాయనుగారి కొసగిరి. క్రొత్తగా తాము నియోగించు మంత్రులిద్దఱిని శాసన సభ తిరస్కరించినచో గవర్నరు గారేమి చేయుదురు? మద్రాసు మెయిలు పత్రిక జోస్యము చేయునటుల నేటి సభను రద్దుచేసి క్రొత్త ఎన్నికలను, వ్యయప్రయాసముల పాటింపక, జరుపవలసియుండును.

అది ప్రభుత్వమువారి పని. ప్రజలు నేటి విషయ పరిస్థితులలో జేయవలసిన దేమి? ఈ కార్యక్రమమును రంగనాథ మొదలియారుగారు తమప్రకటనలో సూచించి యున్నారు. శాసన సభవారు తమ బహిష్కార నిశ్చయమును సంశయమునకు దావులేనట్లు, మరల మరల చాటవలెను. ప్రజలు తమ పట్టుదల విడక, బహిరంగ సభలు జరపి శాసన సభకు ప్రబలముగు సహకారము నొసగవలెను. ఇదియే నేటి విధివిధానము. ప్రభుత్వమువారి పన్నుగడలకు, సైమనుగారి నిరర్థక ప్రకటనలకు, ఇదియే తగిన జవాబు.

స్థానికవృత్తాంతములు

డ్రైనేజి పనులు

పూర్వ ౯ వ తేదినాడు మహారాజా సర్ కృష్ణప్రసాద్, కమత్ జంగుగారితో సహా చాదరఘాటు ౧౦ తేదివద్ద జరుగుచున్న డ్రైనేజి పనులను సందర్శించి తమ సంతృప్తిని తెలిపిరి.

నూతనబంగ్లా నిర్మాణము

భూమ్యాదాయ శాఖా కార్యదర్శులగు, టౌన్ప్లానింగ్ రక్షకశాఖా కమీషనరులగు ఆర్మ్‌స్ట్రాంగ్, సి ఐ డి శాఖా సహాయక మీషనరులగు వెంకట్రావుగార్లకు ౨౦ వేలకుమించని మొత్తముపై ఒక రొకరికి నాలుగు బంగ్లా కట్టించుట కేర్పాటయినది.

విద్యుచ్ఛక్తి కర్మాగారమునందు ధనాపహరణము

ఖైరతాబాదు విద్యుచ్ఛక్తి కర్మాగారమునందు కూలీల విషయమై అరలక్ష రూపాయల ధనమును (Labour) ఇద్దరు గుమాస్తాలు అపహరించిరని తెలియవచ్చెను. పోలీసువారు శోధన చేయుచున్నారు.

వనపర్తి రాజాగారి వివాహము

శనివారము రాత్రి శ్రీయుత పింగిలి వేంకట రామారెడ్డిగారు తమకూతురగు శ్రీమతి కుముదినీదేవి గారిని శ్రీమంతు రామదేవరావుగారికిచ్చి తమ స్వగృహమున కన్యాదానము చేసిరి. శ్రీరామరావుగారి బంగ్లాయును, శ్రీపింగిలి వేంకటరామారెడ్డి దొరవారి బంగ్లాయును ఎలెక్ట్రిక్ దీపములచే ప్రకాశించుచుండెను. దేశముఖుగారి మంటపమున ,,ఓం,, అను నక్షరమును ఎలెక్ట్రిక్ బల్బులతో నలంకరించి యుండిరి. వివాహము రాత్రి ౧౧ ఘంటలకు ప్రారంభమయ్యెను. వనపర్తినుండి సమస్త బంధుమిత్రాదులు వధూగృహమునకు వెడలిరి. వధూగృహమునకు శ్రీమంత మహారాజా కిషన్‌ప్రసాదు బహద్దరుగారు మున్నగు ప్రముఖులు విచ్చేసి యుండిరి. వివాహము ౧-౨ గంటలకు పూర్తియయ్యెను. మహారాజా కిషన్‌ప్రసాదు బహద్దరు గారి కానుకలు మొదలు సమర్పింపబడెను. పిమ్మట శ్రీయుత గద్వాల రాణీగారు మున్నగు వారి యొక్క కానుకలు సమర్పింపబడెను. వనపర్తి సంస్థానము నుండి అనేక పటేలు పట్వారీలు వచ్చియుండిరి. సోమవారమునాడు శ్రీపింగిలి వేంకటరామారెడ్డి దేశముఖుగారి ,,విందు,, రాజా ప్రతాపగిర్జిగారి బంగ్లాలో జరిగెను. అప్పటికి హైదరాబాదులోని ఇంచుమించు ఉన్నతోద్యోగు లందఱును, ప్రెంచిగారును, మహారాజా బహద్దరుగారు మున్నగు వారందఱు విచ్చేసి యుండిరి. సర్వజనానందకరముగ వివాహ మహోత్సవము ముగిసెను.

ఆదిహిందూ సేవాసమితి

దక్షిణ హైద్రాబాదు

ఆరవ వార్షికోత్సవము

౧౯౨౭ వ సం॥ మార్చి ౨౭ వ తేది గురువారము సాయంత్రము ౭ గంటలనుండి చాదర్‌ఘాట్ వారధి సమీపమందున్న నూతన భవనమున సేవాసమితి అధ్యక్షులై సంఘసంస్థాపకులైన శ్రీ శ్రీ అను రా

యబాలముకుంద (హైకోర్టు జడ్జీ) గారి ద్వితీయ పుత్రరత్నమగు బ్యారిష్టరు శ్రీ ... గారి సమాజమాన్యమున సభ జరుపబడును.

కావున ఆబాల గోపాలము యుత్సవమునకు విజయము చేసి సభను జయప్రదము నొనర్చ ప్రార్థింపబడు చున్నారు.

ధర్మవీర రామచంద్ర	}	రామ్, పి. రాధాకిషన్
నాయక	}	భాగ్యరెడ్డి వర్మ
అధ్యక్షులు	}	సహ కార్యదర్శులు

సూచన — గ్రామ పాఠశాలల బాలబాలికలును, మఱియు ప్రధానులు, ప్రతినిధులు, కలనాయక సహాయకులు, కార్యదర్శులు, తమబస్తీల మొదలగు నాయకులు చిన్న పెద్దలతో కూడ సభకు తప్పక దయచేసి జాతీయాభివృద్ధికి తోడ్పడ ప్రార్థితులు.

వేములవాడ

(ఒక విలేఖరి)

కరీంనగర జిల్లాకు పూర్వ దిశయందుగల వేములవాడ యను ఘనతకెక్కిన శివక్షేత్ర మొకటి యున్నది. యీ క్షేత్రము పూర్వపు హిందూరాజుల పరిపాలనమునందు మహాతి గాంచియుండెను. రాజ్యము మహమ్మదీయుల స్వాధీనమయినట్టి క్షేత్రమునెక్కుడు నిసగతుల మారెను. యీ కాలమునందు హాయి ద్రాబాదు ప్రభువగు నాసరుద్దౌలా పరిపాలన యందుండుటయు వారివద్ద రాజా చందూలాల్ ప్రధానిగా యుండుటచే దివ్య క్షేత్రమునెక్కువ సీమలను గమనించి నవాబుగారి యనుగ్రహమును బొంది క్షేత్రము స్వాధీనపరచుకొని అప్పుడు నివసించుచున్న బ్రాహ్మణులకు వేములవాడ దివ్య క్షేత్రము స్వాధీనపరచి యీ గ్రామములో రాబడు యావత్తు ద్రవ్యమును శ్రీ రాజ రాజేశ్వరస్వామికి నిత్య నైవేద్య ధూపదీపాదులకై వినియోగించుట గాక వారి జీవనార్థమునకున్ను ఉపయోగించునటుల సాసనము నేర్పరచి సర్వమాన్యము నను భవింపగాని యితర ప్రముఖులుగాని జోక్యము కలుగ కుండునట్లు సర్వ స్వతంత్రమును బ్రాహ్మణులకె యిచ్చివేసిరి.

తెదారభ్య అప్పుడు నివసించియున్న బ్రాహ్మణోత్తములు తమలో కట్టుబాట్లుల నేర్పరించుకొని సంవత్సరమునకు పంటలపైవచ్చు ద్రవ్యమును యథోచితముగా నా ఈశ్వరునకు నైవేద్యాదులకై వుపయోగించుచు మిగత ద్రవ్యమును సమానముగా భాగించుకొని సుఖము గడుపుచూ వచ్చుచుండిరి. యీ క్షేత్రము ప్రసిద్ధిగాంచిన అనాది పుణ్యస్థల మగుటచే మహాశివరాత్రికోసం వేనవేల ప్రజలు యనేక ప్రాంతములనుంచి వెంచేసి గుండమునందు స్నానముజేసి భక్తి శ్రద్ధలతో స్వామికి దర్శించి వారివారి మనోభీష్టములు నెరవేరునట్లు ప్రార్థించి వెళ్లుచున్నారు. యీ రాజేశ్వరుని మహిమ కొనియాడ తరముగాదు.

ఆలయ మీ గుట్టుగడ్డపై విశాలమైన ఆవరణము గల్గి నిర్మింపబడి మూడు వైపుల మండపములచె నల్లరాయున్నది. ఈ ఆలయమునకు వెనకవైపున రామవేణు గోపాలమూర్తి వెంకటేశ్వరుల ఆలయము నిర్మింపబడి యున్నది. యిదిగాక ఆనృపశ్చము మంటపములలో కోటి రంగములు ప్రతిష్ఠించి యున్నవి. దక్షిణాదిశయందు వంటశాల కొట్లు నిర్మించి యతిరమ్యతరముగా యున్నవి. పశ్చిమ దిశయందు దేవాలయపు ఆవరణము నానుకొని గొప్ప చెరువునందు లోనె గుండము నేర్పరచి యాత్రికులు వరములో స్నానము చేయుటకు సదుపాయముగా మెట్లు కట్టబడి యున్నవి. దేవాలయపు సింహద్వారమునకు నెదుట రెండు శిఖరాలు కట్టడమునందు పై భాగమందు శాసనము వ్రాయించి యుంచిరి.

దేవాలయమునకు తూర్పున గ్రామము యోగ్యమైన కట్టడములచే యలంకారముగా యున్నది. యీ వేములవాడ గ్రామము హాయిద్రాబాదు పట్టణమునకు బహు దూరముగా యుండుటచేతను తగిన రాజమార్గములు లేనందు చేతను ప్రజలు సంవత్సరమునకు ఒకపరియాయము మహాశివరాత్రికోసం వచ్చి పూజలుసలిపి వెళ్లిపోవుటచేత గ్రామము అనాగరికముగా యున్నది. బ్రాహ్మణులు తమ ఆదాయ విషయములో జాగ్రత్తగల వారగుట తప్ప గ్రామము బాగు పరచుటయందు శ్రద్ధగల వారలుగా లేదు. వీరలు మంచి వేదాధ్యయనపరులును సంస్కృతి భాషాభిమానులై యున్నారు. యిప్పటి కార్య నిర్వాహకత్వ విషయములో యిదివరకు మహారాజా కిషన్ ప్రసాదు బహద్దరుగారి తండ్రిగారగు రాజా గోవింద ప్రసాదు చూచుచుండిరి. వారు కీర్తిశేషులైనట్లు మహారాజాగారే స్వయముగా శ్రద్ధవహించి నారి ... శివరాత్రికి ముందుగనే సమస్త యేర్పాటుల చేయుచున్నారు. యిదివరలో వెళ్లిన పూతకులు రేదో విధముగా కార్యములు పరిపూర్తిగావి గ్రామాభివృద్ధి మొదలైన వాటియందు శ్రద్ధవహించక యుండిరి.

యిటీవల నాల్గు సంవత్సరములుగా మహారాజా గారి స్వయముగా మహాశివరాత్రికి మూడు రోజులు ముందుగా వెళ్లి తీర్థయాత్రికులు దేవాలయపు ప్రతి స్థలములయందు భక్తి పూర్వకముగా జేసికొను సమర్పించు ద్రవ్యముయొక్క పూజారికి లభించినది వారే సంగ్రహించుచు వచ్చుచున్న పద్ధతులను రద్దుపరచి ఆదాయ దేవస్థానములు బ్రాహ్మణుల గీములలో జమచేసి లభించిన ద్రవ్యములోనుంచి ఉత్సవాలు మొదలైన ఖర్చులకు కొంతయును, చెరువులు దేవస్థానము గ్రామస్థ వీధులు దేవస్థానమునకు సంబంధించిన నూతన కట్టడములు మున్నగువాటికి కొంత కేటాయించి మిగత ద్రవ్యమును అగ్రహారపు పూజారి బ్రాహ్మణులకు సమ భాగముగా పంచి యిచ్చుచున్నారు. యీ నాలుగు సంవత్సరములుగా యాత్రికులు సమర్పించు ద్రవ్యము క్రమముగా హెచ్చుచూ యీ సంవత్సరము ౬౦౦౦ రూపాయిలకు చేరుకొనెను. యీ ద్రవ్యములోనుంచి ౧౫౦ బ్రాహ్మణ పూజారికుల అనుమతిమీద కొన్ని చెరువుల మరమ్మతుకున్ను గ్రామాభివృద్ధికిన్ని వేదాధ్యయన సంస్కృతాభివృద్ధి పాఠశాలలకున్ను పండిత బ్రాహ్మణులకును వినియోగించి తక్కిన మొత్తము ౨౫౦౦ రూపాయలు ౧౫౦ పూజారి బ్రాహ్మణులకు ౧౬౦ రూపాయలు చొప్పున భాగించియివ్వ బ్రాహ్మణ బృందము మహానంద భరితులైరి.

ఈ విగత విఖ్యాతిని గాంచి కీర్తిశేషులైన బ్రహ్మశ్రీ బాలయ సోమయ్య శాస్త్రిగారి సమీప జ్ఞాతులున్ను చతుర్వేదములను సాధారణముగా అర్థజ్ఞాన సాధ్యులును తర్క వ్యాకరణ మీమాంసాది సాహిత్య ప్రకరణములలో మహానిపుణత్వముగల ప్రౌఢులే గాక సాధు శీలురగు వీరు ఈదివ్య క్షేత్రము దర్శింప యభిలాషతోనే తెంచుటలో అచ్చటి బ్రాహ్మణ బృందమునకు మహోల్లాసము జనించుటయే గాక విద్యార్థులకు విద్యాభి రుచియును గలిగించిన వారైరి.

ఇట్టి మహోన్నత ఉపకారమునకు మహారాజా కిషన్ ప్రసాదు బహద్దరుగారు కారకులగుటచే వారికి శ్రీరాజ రాజేశ్వరుడు ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి కృపచేయుగాత.

పునర్వివాహములు జేసి సంఘస్థితిని బాపుడు

స్వామి సర్వదానందగారి యుపన్యాసము

దేవుని ఆదేశము

ప్రస్తుతము హిందూదేశమున ౨ కోట్ల వితంతువులు గలరు ప్రజోత్పత్తికి పాటుపడనివారు పాపమును సంచితము చేసుకొనుచున్నారు భగవానుడు ప్రపంచమును సృష్టించినపుడు ప్రతివస్తువు అర్హతకు తగినట్లు ఉపయోగించుమని ఆదేశించి యున్నాడు కావున దైవదత్తమైన ఒక వస్తువును అర్హవిధి నుపయోగించనిచో నది నికృష్టజీవనమును నడుపవలసి వచ్చును తుదకు తప్పక అధః పతితుడగును ఈ ప్రపంచమున అశ్వమేధ మొదల్పుల సర్వోత్కృష్ట కార్యము, తల్లి ఒడియందలిబిడ్డ జీవిత రహస్యమును దెలిసికొనుటయే మానవుని ఉత్కృష్టాశయము, వ్యభిచారము, భ్రూణహత్య, గోహత్యకంటె ఘోరమని అదిల్యబుషి వాకొనుచున్నాడు

వితంతువుల దుస్థితి

వితంతువులకు దివ్య శక్తి గలిగి పునర్వివాహము కొరకు యేదైనదకి పరాయణులైయున్న నేను సమ్మతించెదను గాని, పునర్వివాహము గూడదను నిషేధమును మాత్రము తొలగించవలయును ఇంతవరకు ఘోరము సంభవించిన సంచనములను యిప్పుడు మనసంఘమునొక అంగముగ నెంచుట లేదా? ఇంతవరకు హిందువులు మహమ్మదీయులుగ గావచ్చునుగాని, మహమ్మదీయులు హిందువులగుటకు సమ్మతించకుండిరి గదా! కాని, యిప్పుడు శుద్ధి సంఘటనోద్యమముల వలన హర్షించుచున్నాము గదా! కావున పునర్వివాహ సమస్యపట్ల గూడ ఇట్టి ఉదార బుద్ధినే చూపవలయును బాల్యమునందే వివాహమాడిన బాలిక మరదృష్ట వశాత్తు భర్తను గోల్పోయినచో మనదియను ప్రాతురాలు నొగల అమె దేవకర్మ సమయము దూషించ వలయునా లేక ప్రపంచమును తెలుసుకొను మున్ను గాని చిన్నత ప్రాయమునవే పెండ్లిచేసిన అమె తలిదండ్రులను దూషించ వలయునా? యీదేశమునందు యిట్టివారియెడ మనము చూపుచున్న కౌర్యము, అన్యాయము యితర దేశములవరకు వ్యాప్తము

... జరిగిన ... విషయము ... కొలయందు ఒకరి ... సమాజము ... అమెను ... వారికి అప్పగించి ... క్రైస్తవుల కొసంగవలెను చివరకు అమెను అచట విడిచి వెళ్లిపోయె సమాజము వారామెను విషయమునకు ... శుశ్రూషలు ... వదలిపెట్టి వరకు తన మేనమామయింటి, విధవయై ... చెప్పినది సోదరులారా! ఎచటకు పోయినను వితంతువుల స్థితి యీ రీతిగనే యున్నది వితంతువులు యిట్టి దుర్భర స్థితిని తొలగించుటకు తగిన ప్రయత్నములు చేయవలయునని నాహృదయ పూర్వముగ ప్రార్థించుచున్నాను పునర్వివాహములు చేసి ప్రోత్సాహ మొసగుడు

హిందూవితంతువుకు పరమత స్వీకారమే సుఖావహము

బారిష్టరు మహమ్మద్ అమీర్ గారు ఇస్లాము మతమును బుచ్చుకొనక మునుపు, వెయిగ హిందువుగా నుండిరి సాగరచంద్ రెండు సంవత్సరముల క్రితము హిందూ సంఘమునందలి అస్పృశ్యత అతని మనసును మార్చుటచే మహమ్మదీయుడైనాడు వారు ఒకదినమున ఇట్లు చెప్పినారు —

హిందూ సంఘమునందు రమారమి ౨౪ కోటి వితంతువులున్నారు, సంఘము వారిమీద విధించిన కట్టుబాట్లచే వారు నర్సరి జీవితములను గడపుచున్నారు ఇస్లాము మతమువారిని గ్రహించి వారిస్థితిని చక్కబరచినచో వారు మన మతమును గౌరవింపగలరు దీనికిగ అశ్రమములను స్థాపించి వితంతువు ఇస్లాము మతమును స్వీకరించినచో సంతోషముగ పునర్వివాహము చెసుకొన వచ్చునని చాటింపయును వీరందరు మహమ్మదీయులై సంతానమును బొందిన మన మతస్థుల సంఖ్య యెంతవృద్ధియగునో చూడుడు అప్పుడు శుద్ధిసంఘటనలకు మనము భయపడ నవసరము లేదు

దీనికై బారిష్టరుగారిని నిందించరాదు తన మతమును వృద్ధిచేయుట ప్రతివాని విధ్యుక్తధర్మము కాని, దీనికి మన హిందూ సంఘమును, హిందూ నాయకులే బాధ్యులు ప్రతి దినమును ఫలాని హిందూ వితంతువు ఫలాని మహమ్మదీయునితో వెళ్లిపోయినది, ఫలాని హిందూబాలిక గృహచ్ఛిద్రముల ననుభవించలేక కిరస్తాని మతము నవలంబించినది లోనగాగల వార్తల వినుచున్నాము మరియు దీనిని హిందూసంఘము నిర్లక్ష్యము చేయుచు యిట్టి దురంతములను తొలగించుటకు ప్రయత్నము గావించుటలేదు ప్రతివాడును ,హరిః ఓం, శివఓం' అని నాలుగుమారు లుచ్చరించుట తోడనే తనధర్మము తీరిపోయినట్లు భావించుచున్నాడు హిందూధర్మమును కాపాడవలసిన పండితులు రామాయణమునుండి కొన్ని శ్లోకములను నహరించుట తోడనే తమ భారము తీరినదనుకొనుచున్నారు

మతాంతరులు కానున్న వితంతువుల రక్షింపుడు

వితంతు వివాహములను ప్రోత్సహించి, దానికి తగు కార్య ప్రణాళిక నవలంభించి, హిందూ వితంతువుల దైన్యమును దుఃఖ భూయిష్టమైన జీవితమును విశ్వ...దలచు కొననిచో వితంతువులు లక్షల పర్యంతము మతాంతరులగుదురు ... హిందూ జనసంఖ్య తగ్గుటయే గాక బారిష్టరు అమీర్ చెప్పినట్లు మన హిందూ దేవాలయములను, మతమునే ధ్వంసము చేయుటకు ... వృద్ధికి తేగలరు దీనిని ... వితంతువివాహ మొక్కటియే సమర్థము

సంఘముయొక్క నిరంకుశత

గుజరాతునందు హిందూవితంతువును లేవదీసి కొనిపోయినందులకు ఒక మహమ్మదీయునిపై కేసు చేసిరి అప్పుడు ఆ స్త్రీ యీ మహమ్మదీయునిది తప్పేలేదు మాబోటి మానవ సంతతిపట్ల హిందూసంఘము చూపుచున్న నిరంకుశతను సహించలేక నేనే వెళ్లిపోతిని దీనిలో దుష్ప్రవర్తన మేమున్నది ఇచటనే యుండి పాపపు పనులచే వితంతు జీవనమును లోపభూయిష్టముగ జేయుటకంటే వీని భర్తగా ప్రేమించి సుఖ జీవనమును గడపెదను అని చెప్పెను న్యాయాధిపతి వీరి కనుకూలముగ తీర్పు చెప్పిరి

మక్కువచ్చలారని వితంతుసమూహమ్ము

హిందూ సంఘమందు ౨౮ కోటి వితంతువు లున్నారు దీనియందు అధిక సంఖ్యాకులు తమ శిశుప్రాయమున నే భర్తలను గోల్పోయిరి ఒక్క సంవత్సరము వయస్సుగల వితంతువులు ౫౯౭ గురును, ఒకటి మొదలు మూడు సంవత్సరములోపల ౧౨౫౪౯ గురును, నాలుగు సంవత్సరములోపల ౯౪౫౧ గురును, ఐదు సంవత్సరములోపల ౬౭౦౭ గురును వితంతువులు గలరు

పండితుల దుర్నయములు

హిందూ సంఘమునందలి యిట్టిపాపము, అవమానకరమైన సంగతులు తెలివిగలిగిన ప్రతివాని హృదయమును విదారితము చెయుచున్నవి ప్రపంచమునకు నిజమైన భక్తులుగ కనుబడి ముప్పొద్దు జపతపములను జేయుచు, యింటియందు తమ కొమారుల వితంతువులతో గర్హ్యమైన దుశ్చేష్టల నొనర్చు అనేక పండితులు గలరు వారు గర్భము దాల్చినతోడనే యాత్రల మిషమీద యీ పండితులు యీ వితంతువులతో ఎవరు లేని పవిత్ర క్షేత్రములయందు గర్భమును పోగొట్టించుచున్నారు తరువాత చాలమంది యిట్టి వితంతువుల నచటనే వదలిపెట్టుచున్నారు వారు అచట మతాంతరులైన అగుచున్నారు లేక వ్యభిచారమునైన అవలంభించుచున్నారు హిందువులకు పవిత్రతమైన వారణాసియందు యితర కోట్లకంటె అధికముగ వ్యభిచారిణులున్నారు వీరిలో యెక్కువమంది హిందువులే! యీ నగరమున (వారణాశి) యితర పుణ్యక్షేత్రములవలె బజారుకెక్కి అర్ధనే యవలంభించిన వారు వేయిమంది వితంతువులు గలరు చిన్నతనముననే వారు పెద్దవారైన పండితులచే దుష్కార్యములకు పురికొల్పబడి తుదకు వారిచే నిగ్రహీతలై యిప్పుడు జీవనోపాధికి యిట్టిపనికి తార్కాణిరనిగ, తప్పు యీ వితంతువులది గాదు

అవినీతికాశ్రయము

బెంగాలునందు కాశిదలెని నాడియా అనునగరము సంస్కృత విద్యావాప్తికి ప్రసిద్ధి బడసినది గలదు దాని స్థితి విషయములను గూర్చి ఒక సంస్కర్తయిటుల వ్రాసియున్నాడు —ఎచటకి పోయినను నాడియాయందు వితంతువులే ప్రత్యక్ష మగుచున్నారు గర్భిణులైన వితంతువులు పదులు పదులుగ ప్రతిదినము యితర ప్రాంతములనుండి యిచటకు గర్భము పోగొట్టుకొనుటకు వచ్చెదరు కొందరు దేశోపకారులు 'మహానందనము'ను స్థాపించి వితంతువుల కాశ్రయ మిచ్చుచున్నారు అందు వితంతువులకొన్ని దినములుండి వెళ్లెదరు ... శిశువులను పోషించి విద్య నేర్పించుచున్నారు ఇదిగాక యీ సనాతన ... రహస్య సంస్థలు నెరవేర్చుచున్నవి వీటి యందు ... శిశువులను జంపివేసి మిగత పదిమందిని క్రైస్తవులకో, మహమ్మదీయులకో శిశువును తెర దూపాయలు కమ్ముచున్నారు వీరు మతమును వీడి గోవును భుజించుటకు ... నభించుచున్నారు బుషి సంతతికి జెందిన శిశువులు బజారునందు అమ్ముడుపోవుట యెంతటి దైన్యము

ఫలశ్రుతి

కావున వితంతువులకు పునర్వివాహములు జేసి వారిస్థితిని చక్కబరుపనిచో హిందూసంఘమే కాలగర్భమున లయించి పోగలదు హత్యగావింపబడిన అనాధలైన నిరపరాధశిశువుల రక్తము యీ వితంతువుల కన్నీరు దేశమునకు నరిష్టము గూర్చకపోవు

గ్రామ సమాచారములు

భూమ్యాదాయ శాఖాధికారులు

శ్రద్ధగైకొనెదరా?

[ఒక ఔరంగాబాద నివాసి]

ఔరంగాబాదునందు పూర్వము సూబేదారి కచ్చేరి యుండెను. కాని యది తరువాత నది సదరు నిజామతుమాల్ గా మార్చబడినది. సూబేదారు యున్నపుడు నాల్గు జిల్లాలు దీని యధికారమున నుండెను. కాని యిప్పుడు ఎనిమిది జిల్లాలుగలవు. ఇట్లు మార్పు టవలన మొదటికన్న నెక్కువ చిక్కులు శాఖలు బయలు దేరినవి. ౧ మాలు, ౨ బందోబస్తు, ౩ లోకల్ఫండు, ౪ జంగలాతు. మొ. వీనిలో కొన్నిటి యుపీలువినుట, దఫ్తరములు తనిఖీ చేసి రిపోర్టిచ్చుట, అధికారుల మార్పులు చేయుట, మార్పులంగీకరింప కుండుట, దౌరాలు చేయుచు ప్రజల బాధలని వృత్తి మొదలగు పనులెన్ని సక్రమముగా జరుగునో యది ముందటి దానినుండి తెలియగలదు:—

దరఖాస్తుదారులు తమ దరఖాస్తులిచ్చిన తరువాత నది మామూలాలో కనీసము ౫, ౧౦ రోజులైన పడియుండనిది సేగా మీదికిబోదు. దరఖాస్తు నాడువచ్చునో యానాడే దాని ఖతావనియై పోదు; ఇందలి సత్యాసత్యత మామూలా రజిష్టరు గాంచినచో గోచరింప గలదు. పోలుసుసారి చెప్పదైన నిచ్చినచో నతని పని పోలుసుసారి నపులునంత సేపటిలో చేయబడిపోవును. తరువాత సేగాలోనికి పోయిన పాపము వారు బీడీ సిగరెట్లు కనుగు చూచుచు స్వస్థచిత్తముతో గూర్చుని యుందురు.

అధికారుల దౌరాలు తెలవుగా జరుగుచుండును. వాండ్రేదైన మంచి యూరములోంచేసి, చుట్టు ప్రక్క యూళ్ళ పటేల్ పట్వారీల బిలచి వారి దఫ్తరముల తనిఖీ చేసితిమని వ్రాసి వెడలిపోయెదరు. పటేలు పట్వారీలు తమ యధీనమొనర్చబడిన పనిని సకాలమునకు బాజాబితా చేయుచున్నారా లేదా యని దౌరాచేయు అధికార్లు విచారించెదరో లేదో సంశయమే! ఎందుకన మాల్గుజారీ, తకావీ, బాకీలెన్నియో సంవత్సరములనుండి ఒకాయాలు గానున్నవి. దీనిపై నెవ్వరును లక్ష్యమిచ్చుట లేదు. ఎందుకన నూయూరికి దొరకు మామూలు దొరకినంతనే తనిఖీయైపోవును. కాని యీ సంవత్సరమున మిష్టర్ టాస్కర్ గారు బకాయ రకమంతయు వసూలుగాకున్న తహసీలుదారుల యొక్కయు, తాలుకాదారుల యొక్కయు జీతము లాపబడునని హుకుం నిచ్చియున్నారు. దీని పరిణామముగ పేద ప్రజలు ఇండ్లు, వాకిలులు అమ్మి చేలు పొలముల కుదువబెట్టి బాకీచెల్లించుచున్నారు.

బీద ప్రజల దుస్థితి యిట్లున్నది. పై యధికారులు ఈ విషయమును లక్ష్యపెట్టి, తగిన వ్యవస్థ చేయుదురు గాకయని ప్రార్థన.

(నిజాం విజయ)

వనపర్తి

ప్రజలలో సంచలనము—మహారాజాగారి యాగమనము

(స్వకీయ విలేఖరి)

శ్రీమంతు మహారాజా రామదేవరావు బహద్దరుగారు ౨౭ వ ఫర్వర్ది బుధవారము నాడు స్వయముగా తమ వివాహమునకు మహారాణి గోపాల్ పేట గారిని ఆహ్వానించుటకై వనపర్తి సంస్థాన మార్గముగనే వెళ్లుదురను వార్త నాటి ప్రొద్దుననే జనులలో వ్యాపించి యుండెను. సంస్థానపు చుట్టుపట్ల ప్రజ లందరు గుంపులు గుంపులుగా కూడి ౨ గంటలనుండే శ్రీరాజాగారి రాకడకై సంతోష స్వాంతులై నరీక్షించు చుండిరి. సాయంత్రము ౬ గంటలకు శ్రీరాజగారు తమ మోటారుపై దయచేసి నిరీక్షించుచుండు ప్రజలకు దర్శన మొసగిరి. ప్రజలందరు యేక కంఠముగా "తా మెప్పుడు సంస్థానపీఠ మలంకరింతురనియు, మరి మే మెప్పుడు సంతోష స్వాంతుల మగుదుమనియు" తమ అభిప్రాయమును వెలిబుచ్చిరి. శ్రీ రాజాగారు తమ ప్రజలు చూపినటువంటి భక్తి ప్రేమలకు మిక్కిలి విచార మనస్కులై విషాదముతో నశ్రుపూరితనయనులైరి. ప్రజలందరు "రామరాజ్యమునకై మాస్తముల నెత్తి ఈశ్వరుని ప్రార్థించిరి: ఈ వార్త గత సంచిక కాలస్యముగ చేరుటచే నిపుడు ప్రచురింపబడినది. (గో. సం.)

బాన్సువాడ

ఈ గ్రామమునకు బోధనం తాలూకా, నిజామాబాద జిల్లా. పూర్వము అనగా సన్ ౧౩౨౮ ఫసలీవరకు నిదే తాలూకాగా నుండెను. గాని తర్వాత బోధనం పై తాలూకా మార్చబడెను.

ఈ సంవత్సర బహిమన్ నెలలో టాస్కరు గారు బోధనంకుమాయగా బాన్సువాడ తాలూకా చేసే యభిప్రాయముచే దౌరగావచ్చి యిక్కడ ఎనిమిది దినములు విడ్చి విచారణ సల్పిరి. కాని దాని పరిణామమేమియు తెలియలేదు. యిక్కడి జనసంఖ్య (౫౬౦౦) యిందులో నధిక భాగము హిందువులే!

పాఠశాలలు

ఇక్కడ తహతానియా మదరసగలదు. కాని శిక్ష బాగుగా లేనందున పిల్లల సంఖ్య కొలదిదై ప్రాన్గిపాఠశాల లధికమయ్యెను.

గ్రంథాలయము లేక క్లబ్బు

శ్రీయుత యన్. శ్రీనివాసురావు డాక్టరుగారు శ్రద్ధగైకొని యొక గ్రంథాలయము స్థాపించిరి. యిందులో పుస్తకములేగాక ఆటలకు తగిన సామగ్రులుగూడ గలవు. ఈ గ్రంథాలయమునకు చందాలు క్రమముగా ముట్టుచుండెను. ప్రతి శుక్రవారము తెలుగు' ఉరుదులో ఉపన్యాసములు జరుగుచుండెను. యిట్లు కొంతకాలము గడచిన పిదప యిదే సంకి ఆవ్వల్ తాలుకదారుగారి దౌరాలో ఒక దూరదృష్టి గల అరబు షికాయతుచేసి అట్టిక్లబ్బును తీసివేయునట్టుగా జేసెను. ఇందులో తెలుగు, ఉరుదు, ఇంగ్లీషు పుస్తకములు గలవు. ప్రస్తుతము అట్టి పుస్తకములు వదరీకగ నున్నవి.

విద్యు యంత్రము

ఇక్కడొక విద్యుద్యంత్రము వికటరెడ్డి మరియు విశయ్యగారి భాగములో స్థాపించబడినది.

ఎర్రుపాలెము

(స్వకీయ విలేఖరి)

కాలమానము

ఎండలు ముదురుచున్నవి. ముందున్నది ముసళ్ల పండుగ అన్నట్లు వైశాఖ మాసములో ఈ గ్రామములోని ఎండల తీవ్రత ఎట్లుండునో?

ప్లేగు కేసు

హైదరాబాదు నుండి తేబడిన యొక ౧౦ వత్సరముల బాలికకు వరంగల్ స్టేషనులో జ్వరము ఆరంభమై యిచ్చటికి వచ్చిన తరువాత నాల్గవదినమున మరణము సంభవించినది. ఈ బాలిక చికిత్సకొరకు డాక్టరు రామస్వామి నాయుడు (హైదరాబాదు) గారును వచ్చి ప్రయత్నించిరి. నిష్ఫలమయ్యెను.

మసీదు కరోడ్గిరి కచ్చేరీల నిర్మాణమాపబడినది

ఇచ్చట నొక మసీదు, రైల్వే కరోడ్గిరి సంబంధమైన యొక్క నివాసగృహము కట్టబడు చుండినవి. స్పెషలు తాలూకుదారు (హైదరాబాదు) గారు గ్రామపు మొకద్దం పట్వారీల పేర, పై రెంట నిర్మాణము ఆపి వేయవలసినదని ఆజ్ఞాపించిరి. కనుక పనులు ఆపివేయ బడినవి.

భోగము మేళముచర్చ

సుమారు మాసము దినములక్రింద శ్రీ తహసీలుదారుగారిచ్చటికి దౌరాకు రాగా వారిని సన్మానించుటకై కొండపల్లినుండి భోగము మేళము తెప్పింపబడి యుండినట్లు ఇదివరకు గోలకొండ పత్రికలో వార్తలక్రింద ప్రకటింపబడి యుండెనుకదా. ఈ విషయములో కొంత పొరపాటు కలిగినదనియు, భోగము మేళము వాండ్లమంతట వాండ్లే ఈ గ్రామమునకు శ్రీ తహసీలు దారుగారిచ్చట ఉన్న దినములలో కాకతాళీయముగా వచ్చిరనియు, శ్రీవారిని తమ నృత్య గానాదులచేతరంజింపజేసి బహుమానము పొందిరనియు, శ్రీవారి సన్మానముకొరకు గ్రామస్థుల పిలిపించిన మాటమాత్రము వాస్తవము గాదని తెలియుచున్నది.

గ్రామోద్యోగుల కష్టములు

వీరి దఫ్తరమునకు సర్కారు జంత్రీప్రకారము దొరక నవలసిన సాదరు ద్రవ్యము దొరకుటలేదని ఈ గ్రామోద్యోగస్థులు ఇతర గ్రామముల కరణములును అన్నలు తాలూకుదారుగారి వద్ద దరఖాస్తులు పెట్టుకొనిరికదా. సంవత్సరమైననుతహసీలు కచేరీనుంచి శ్రీ తాలూకుదారుగారికి నివేదిక పోవనందున గ్రామోద్యోగస్థులకు ఈ విషయమున న్యాయము జరుగలేదు. తహసీలుదారుగారు న్యాయము జరిపి ఖమ్మం తాలూకా గ్రామోద్యోగస్థులకు గల ద్రవ్య లాభము తమ తాలూకా లోనికి కలుగునట్లు ఏర్పాటుల చేయుదురుగాక!

బంచరాయి సెస్సు

ఈ గ్రామములోని భూముల మాల్గుజారి రకంతో పాటు రూపాయికి ఒక అణా లోకల్ఫండు గాక వారియొక్క అర్ధణా బంచరాయి సెస్సు తీసికొనుచున్నారు. గ్రామమున బంచరాయి (పశువులమేపుటకు) భూమి ఒక ఎకరమైనను ఏర్పడిలేదట. బంచరాయి భూమి ఏర్పరచకయే బంచరాయి ద్రవ్యము పేద రైతులనుండి వసూలుచేయుట ఏటి న్యాయమో! రైతులు ఈ విషయమున టాస్కరు దొరగారికి దరఖాస్తులంపుకొనినచో న్యాయము జరుగగలదు.

ఉపజ్ఞ వంశ క్రమానుగత మైనదా?

'పండిత పుత్రులు' స్థానమెద్ది?

గొప్పవారి బిడ్డలు వారి తండ్రుల శక్తులకు అనుగుణమైన శక్తిని గలిగి యుంటున్నారా?

పురాతనాధునిక గొప్ప వంశముల పరిశీలనానంతరము: ఉపజ్ఞ అల్ప మూలముల నుండిగూడ జనింపవచ్చుననియు, మేధాసంపన్నుల బిడ్డలు మేధావంతులుగనే యుందురు. గాని మార్గములు మాత్రము భిన్నముగ నున్నవనియు, విజ్ఞాన శాస్త్రజ్ఞుల, వ్యాయవాదుల, రాజకీయవేత్తల బిడ్డలు సాధారణముగ వారి ననుసరించెదరు గాని, పాటక ప్రజనమున ఇది అరుదుగా నున్నదనియు తేలియున్నది.

తలదాచుటకు యిల్లులేక చెట్లనీడన పెంపొందిన ప్రజ్ఞ

మధ్య యుగమున విఖ్యాతరాజకీయ వేత్తయయిన కార్డినల్ కల్‌సి ఒక కసాయివాని కొడుకు.

కవి సార్వభౌముడు షేక్‌స్పియరుగూడ కసాయివాని కొమారుడు. అంగడిలోకూడ కొంతకాలము పనిచేసినాడు.

శిల్పి చక్రవర్తి టర్నర్ మంగలివాని కొడుకు, మహాకవి కీట్సు గుర్రపువాని కొడుకు.

రాబర్టు బర్న్సు యంత్రశాలయందు పనివాని పుత్రుడు, యీయనగూడ కొంతకాలము అచట పని చేసెను. మొదట రైలు కనిపెట్టిన జార్జి స్టీఫెన్‌సన్ ఒక ఫైర్ మ్యాన్ కుమారుడు.

తండ్రులకు భిన్నమైన ప్రతిభ

కవిశేఖరుడు టెనిసన్ ఒక మతబోధకుని కొడుకు, బ్రౌనింగు కవితండ్రి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండులో గుమస్తా.

మిల్టన్ మహాకవి వకీలు పుత్రుడు.

నవలారచయిత వాల్టెర్ స్కాటుతండ్రి రాజముహరుల అధికారికి గుమస్తా.

ఈ మధ్య విగత జీవులైన థామస్ హార్డి గారు బేలుదారి కుమారుడు.

టెనిసన్ కవి కుమారుడు మంచి ఆటగాడు.

తండ్రులకు పేరుదెచ్చిన ప్రజ్ఞ

పెద్దలనుండి పిల్లలకు అనుగతముగ దిగిన ప్రజ్ఞ చాలవరకు యీనాటి రాజకీయ వేత్తలయందు కనుపించు చున్నది.

ప్రధాన మంత్రి బాల్డ్విన్ కుమారుడు సోషలిస్టు పక్షమునకు జెందిన ఆలివర్ బాల్డ్విన్, రాజకీయములలో పేరు పొందుచున్నాడు.

మనదేశములో స్వరాజ్య [illegible] యుండెను.

రాజకీయ కోవిదులైన బాలికలు

ఇజబెల్లా మాక్డొనాల్డు (రాంసే మాక్డొనాల్డు గారి కూతురు) మంచి నేర్పుగ పరిగణింపబడు చున్నది.

పార్లమెంటు మెంబరగు ఇలేను అను నామెకును ఆమె కూతురు ఎన్నికలలో చాల సహాయము చేసినది.

అస్క్విత్తుగారి కొమారుడు రేమాండు అస్క్విత్తు పార్లమెంటు ఎన్నికలలో పోటీచేసినాడు. ౧౯౧౬ లో యుద్ధములో చనిపోయినాడు. కనిష్ఠపుత్రుడు ఆంతోని ఫిలిం పరిశ్రమలో పాల్గొను చున్నాడు.

అధునిక మహాపండితుడు హెచ్. జి. వెల్సు క్రికెటు ఆటలతో జీవనము చేయుచుండినవాని కొమారుడు. ప్రస్తుతము చక్రవర్తి ఆస్థాన వైద్యుడు డాసన్ గారి తండ్రి ఒక శిల్పి.

సంగీతము మాత్రము వంశక్రమాను గతముగ నున్నది.

(సమదర్శిని)

REG No N 45

REG No M 2185

గోలకొండ పత్రిక.

ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధసంవత్సరము ,, ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౪

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.